# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 02-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 318 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## జీఎస్టీ విధానంలో కీలక మార్పులు

జీఎస్టీ పోర్టల్‌లో మెరుగైన భద్రత కోసం పన్ను చెల్లింపుదారులు జనవరి 1 నుంచి మల్టీ-ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను పాటించడం తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. మరోవైపు, 180 రోజుల కంటే పాత బేస్ డాక్యుమెంట్లకు ఈ-వే బిల్లులు (ఈడబ్ల్యూబీలు) జనరేట్ కావు. ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ పరిమితిని కూడా ప్రభుత్వం ఈ ఏడాది తొలగించే అవకాశాలు ఉన్నాయి.

## హెచ్-1బీ వీసా ప్రక్రియలో మార్పులు

ఇవాళ్టి నుంచి భారతదేశంలోని నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తుదారులు తమ వీసా అపాయింట్‌మెంట్‌ను ఉచిత రీషెడ్యూల్ చేసుకోవచ్చు. అయితే, రెండవసారి రీషెడ్యూల్ చేయాలనుకుంటే కొత్త దరఖాస్తుతో పాటు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్ ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చారు. మరోవైపు, జనవరి 17 నుంచి హెచ్-1 వీసా ప్రక్రియ అప్‌డేట్ కానుంది.

## విదేశీ పర్యటనకు
# సీఎం రేవంత్ రెడ్డి

- జనవరి 21 నుంచి మూడు రోజుల పాటు దావోస్ సదస్సులో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- 15 నుంచి 19 వరకూ ఆస్ట్రేలియాలో సీఎం బృందం పర్యటన
- 19,20 తేదీల్లో సింగపూర్‌లో పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ



హైదరాబాద్,జనవరి1,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఈ నెల 20 నుంచి 24 వరకు 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో జనవరి 21 నుంచి 23 వరకూ సీఎం రేవంత్‌తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజన్, ఇతర ఉన్నతాధికారులు ఆ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40వేల కోట్లకుపైగానే పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో చేసుకుంది. అవి కార్యరూపం దాల్చి వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపారు. ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా వెళ్లనున్నారు.

## 2025లో కేంద్ర కేబినెట్
# తొలి సమావేశం...

- 2025 తొలి కేబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేశారన్న కేంద్రమంత్రి
- ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ.69 వేల కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం
- డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350కే రైతుకు అందించే పథకం పొడిగింపుకు ఆమోదం

**- రైతుల కోసం కీలక నిర్ణయాలు**





న్యూఢిల్లీ,జనవరి1,(నిజం చెపుతాం) కేంద్ర కేబినెట్ బుధవారం నాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2025లో తొలి కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ప్రధాని నరేంద్రమోదీ రైతులకు అంకితం చేశారని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రైతుల సంక్షేమం గురించి ప్రధానంగా ఈ కేబినెట్ సమావేశంలో చర్చ జరిగిందన్నారు.పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అలాగే 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందించేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి వివరించారు.కేంద్ర కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే రైతన్నను చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. 2025లో జరిగిన తొలి కేబినెట్ సమావేశాన్ని రైతుల శ్రేయస్సు కోసమే అంకితం చేశామని తెలిపారు. రైతుల విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# ఫార్ములా-ఈ కేసులో పస లేదు...

- అదొక లొట్టపీసు కేసు: కేటీఆర్
- అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిదన్న కేటీఆర్
- ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని చూస్తున్నారని మండిపాటు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తామని ధీమా



హైదరాబాద్,జనవరి1,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-కార్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఈడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. హైకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో చూద్దామని అన్నారు. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తప్పని కేటీఆర్ చెప్పారు. ఫార్ములా ఈ-కార్ కేసులో పస లేదని... అదొక లొట్టపీసు కేసు అని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానాలే లేవని ఎద్దేవా చేశారు. ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇది తనపై చేసిన ఆరో ప్రయత్నమని చెప్పారు. ఫార్ములా రేసు కావాలనేది తన నిర్ణయమని... రేసు వద్దనేది రేవంత్ నిర్ణయమని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవమైన ఏప్రిల్ 27న భారీ బహిరంగసభను నిర్వహిస్తామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవారికి రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. రీజనల్ రింగ్ రోడ్డులో రూ. 12 వేల కోట్ల కుంభకోణం జరగబోతోందని చెప్పారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీంకోర్టుకు వెళ్లబోతున్నామని తెలిపారు. ఈ ఏడాది ఉపఎన్నికలు రావచ్చని జోస్యం చెప్పారు.

## ఎవరెవరు ప్రజలకు దగ్గరగా ఉన్నారో
# వివరాలు ఉన్నాయి...

- ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై సూచనలు
- కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళదామన్న సీఎం
- స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజలకు చేరువ కావాలని సూచన



హైదరాబాద్,జనవరి1,(నిజం చెపుతాం) ఎవరెవరు ప్రజలకు దగ్గరగా ఉన్నారో తన వద్ద వివరాలు ఉన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసేందుకు వచ్చి శుభాకాంక్షలు చెబుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఆయన దిశా నిర్దేశనం చేశారు. వారితో కాసేపు ప్రభుత్వం, పార్టీ గురించి మాట్లాడారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంపై ఆయన సూచనలు చేశారు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళదామన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు దగ్గరగా ఉండాలన్నారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజలకు చేరువ కావాలన్నారు. ఈరోజు నుంచి ప్రజాప్రతినిధులతో మాట్లాడతానని... ఎవరెవరు ప్రజలకు దగ్గరగా ఉన్నారో తెలుసన్నారు.

## డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు
# రూ.1.77 లక్షల కోట్లు...

- ఏడాది ప్రాతిపదికన 7.3 శాతం వృద్ధి నమోదు చేసిన జీఎస్టీ వసూళ్లు
- మార్చి నుంచి 1.7 లక్షల కోట్లు దాటుతున్న జీఎస్టీ వసూళ్లు
- ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.2.10 లక్షల కోట్లు నమోదు

జనవరి1,(నిజం చెపుతాం) జీఎస్టీ వసూళ్లు గత ఏడాది డిసెంబర్ నెలలో భారీ స్థాయిలో నమోదయ్యాయి. 2024 డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.1.77 లక్షల కోట్లుగా నమోదయ్యాయని ఈరోజు కేంద్ర ఆర్థిక శాఖ డేటా వెల్లడించింది. అంతకుముందు ఏడాదితో పోల్చితే 7.3 శాతం వృద్ధి నమోదైంది. 2023 డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.1.65 లక్షల కోట్లు నమోదయ్యాయి.సీజీఎస్టీ రూపంలో రూ.32,836 కోట్లు, ఎస్‌జీఎస్టీ రూపంలో రూ.40,499 కోట్లు వచ్చాయి. ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ.91,200 కోట్లు, సెస్‌ల రూపంలో రూ.12,300 కోట్లు వచ్చినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా వెల్లడించింది. ఇందులో దిగుమతులపై విధించిన పన్నుల నుంచి వచ్చిన రెవెన్యూ 4 శాతం పెరిగి రూ.44,268 కోట్లుగా ఉంది.

## జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్ ఇవే...

జనవరి1,(నిజం చెపుతాం) విధానాల మెరుగుదల, సేవల విస్తరణ, సులభతరం చేయడంలో భాగంగా పలు ప్రభుత్వ విభాగాలు చేపట్టిన ఆర్థిక సంబంధమైన కొన్ని మార్పులు ఇవాళ్టి (జనవరి 1, 2025) నుంచి అమల్లోకి వచ్చాయి. సామాన్యుల నుంచి పన్ను చెల్లింపుదార్ల వరకు ప్రభావితం కానున్న ఆ రూల్స్‌పై అవగాహన పొందడం ప్రయోజనకరం. మరి, ఆ వివరాలు మీరూ తెలుసుకోండి.

**ఈపీఎఫ్‌వో కొత్త రూల్..**

కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థలో (సీపీపీఎస్) భాగంగా పెన్షన్ ఉపసంహరణను ఈపీఎఫ్‌వో క్రమబద్ధీకరించిది. దీంతో, పెన్షన్ ఉపసంహరణ మరింత సులభంగా మారింది. పెన్షనర్లు ఇకపై దేశంలోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్‌ను ఉపసంహరించుకోవచ్చు.



## తెలంగాణలో డిసెంబర్‌లో రికార్డ్ స్థాయిలో మద్యం

- డిసెంబర్ నెలలో రూ.3,805 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు నమోదు
- డిసెంబర్ 23 నుంచి 31 వరకే రూ.1,700 కోట్ల అమ్మకాలు
- డిసెంబర్ 30న ఒక్కరోజే రూ.402 కోట్ల సేల్స్

హైదరాబాద్,జనవరి1,(నిజం చెపుతాం) తెలంగాణలో గత ఏడాది చివరి నెల... డిసెంబర్‌లో మద్యం అమ్మకాలు రికార్డ్ స్థాయిలో జరిగాయి. డిసెంబర్ 1 నుంచి 31 వరకు రూ.3,805 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ముఖ్యంగా డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 31 వరకు అమ్మకాలు రోజు రోజుకూ పెరిగాయి. ఈ కొద్ది సమయంలోనే రూ.1,700 కోట్ల అమ్మకాలు జరిగాయి.2023లో ఇదే సమయంతో పోలిస్తే రూ.200 కోట్ల పెరుగుదల నమోదైంది. డిసెంబర్ 30న అయితే ఏకంగా సగటున రోజువారీ సేల్స్ కంటే రెండింతల ఎక్కువ సేల్స్ జరిగాయి.



## అక్కడ నోటీసులు ఇవ్వకుండానే
# కూల్చివేసే హక్కు ఉంది

**- కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ వివరణ**

- నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేసే హక్కు ఉందన్న రంగనాథ్
- మానవతా దృక్పథంతో 24 గంటల గడువు ఇచ్చినట్లు వెల్లడి

హైదరాబాద్,జనవరి1,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ ఇచ్చారు. నిన్న ఉదయం ఖాజాగూడ భగీరథమ్మ చెరువు వద్ద హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడి ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై వివరణ ఇచ్చారు. తాము నిబంధనలు పాటిస్తూనే అక్రమ నిర్మాణాలను కూల్చివేశామన్నారు.నీటి వనరుల్లోని నిర్మాణాలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేసే హక్కు ఉందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఇదే అంశంపై తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిందన్నారు. చట్టాలను పాటిస్తూనే... కోర్టులను గౌరవిస్తూనే తాము ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు.బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోని నిర్మాణాలనే తొలగించామని రంగనాథ్ వెల్లడించారు. నోటీసులు ఇవ్వకుండానే కూల్చవచ్చని... కానీ మానవతా దృక్పథంతో ఇరవై నాలుగు గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. నోటీసులు ఇచ్చాక కూడా 24 గంటల్లో ఖాళీ చేయనందునే కూల్చివేశామన్నారు.

## జేఈఈ మెయిన్స్ పరీక్ష తేదీలను ప్రకటించిన ఎన్టీఏ

- అఖిల భారత స్థాయిలో ఇంజనీరింగ్, ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం జేఈఈ
- జనవరి 22 నుంచి 30 వరకు మెయిన్స్ పరీక్షలు
- పరీక్షలకు మూడ్రోజుల ముందు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలన్న ఎన్టీఏ



జనవరి1,(నిజం చెపుతాం) అఖిల భారత స్థాయిలో ఇంజనీరింగ్, ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్ష తేదీలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నేడు ప్రకటించింది. జనవరి 22 నుంచి 30 వరకు జేఈఈ మెయిన్స్ పరీక్షలు జరుగుతాయని ఎన్టీఏ వెల్లడించింది. కాగా, జేఈఈ మెయిన్స్ పరీక్షలు రెండు విడతల్లో జరుగుతాయి. మొదటి సెషన్ లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది. రెండో సెషన్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.

# ఆర్థిక సాయం అందజేసిన జెల్ల పరమేష్ గౌడ్



రాజపేట,జనవరి 1(నిజంచెపుతాం)నిరుపేద మృతురాలి కుటుంబానికి దాత ఆర్థిక సాయం అందజేశారు.రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నల్ల రుక్కమ్మ మృతిచెందగా. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న మృతురాలి కుటుంబ సభ్యులను బుధవారం సామాజికవేత్త,జెల్ల ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ పరామర్శించి రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెల్ల ఫౌండేషన్ సభ్యులు మొగులగాని రాజు,కర్ణాకర్,నరెందర్, ప్రభాకర్,గణేష్,ప్రసాద్,భాస్కర్,కనకయ్య,మధు,మనోహర్ నాగరాజు,కమలాకర్,నగేష్, భాస్కర్,దేవి నర్సింహులు, బాలు,జెల్ల బాల్ నర్సయ్య,గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పూజలు ... క్యాలెండర్ ఆవిష్కరణ





మిర్యాలగూడ జనవరి 1 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల పులిమెడు ఆశ్రమంలో ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి.ఎల్.ఆర్) అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "20వ వార్డు ప్రజల కోసం తిరుపతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెచ్చిన లడ్డూ ప్రసాదాన్ని గడపగడపకు అందించడమే మా లక్ష్యం. ఈ కార్యక్రమంలో క్యాలెండర్లను ఇంటింటికీ పంపిణీ చేస్తాము" అని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ మాట్లాడుతూ, "41 రోజులపాటు అయ్యప్ప దీక్షలో పాల్గొనే భక్తులు ఆధ్యాత్మికతను చాటుతారు. పులిమెడు ఆశ్రమం ద్వారా మిర్యాలగూడ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు దీక్షా యాత్రలో స్వాములు చేసే ప్రత్యేకత. ప్రజల కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ చేస్తూ ఆదర్శంగా ఉండాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, బి.ఎల్.ఆర్ బ్రదర్స్, ఇతర స్వాములు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



రాజాపేట,జనవరి1(నిజంచెపుతాం) నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఎమ్మెల్యే అనివాసంలో రాజపేట కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె వెంకయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇంజనరేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్,కల్లెం పాండు, రాంజీ నాయక్ తదితరులు ఉన్నారు.

# వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఆలేరు జనవరి 1 (నిజం చెపుతాం) వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆలేరు షిరిడి సాయిబాబా దేవాలయ ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్ పాల్గొని కేక కట్ చేసి సభ్యులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్,కోశాధికారి కస్తూరి వెంకటేష్,ఉపాధ్యక్షుడు సముద్రాల రవి,నీల రామన్న,సలహాదారులు ఐత వెంకటేష్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ సముద్రాల శీను,సభ్యులు తోట ప్రశాంత్,బిల్డే సంతోష్,కొత్త వీరేశం,జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదికి పాలభిషేకం



ఆలేరు జనవరి 1 (నిజం చెపుతాం) దేశంలోని రైతన్నల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోది పీఎం కిసాన్ నిధి యోజన పథకం ద్వారా ఏడాదికి 6000 రూపాయలను ప్రస్తుతం 10000 రూపాయలకు పెంచినందుకు గాను అలాగే దేశంలోని పేద ప్రజల కోసం రెండు కోట్ల ఇండ్లను మంజూరు చేయడాన్ని హర్షిస్తూ ఆలేరు మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ మరియు నంద గంగేష్ లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోది పేద ప్రజల కోసం దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మోదీదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచి పోతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలుపరచలేదని అన్నారు.కనీసం పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇప్పటివరకు అందించకపోవడంతో నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం అందక ఇబ్బందులు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిజెపి తోటే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా కార్యదర్శి కామిటి కారి కృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్,జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు పూల హనుమంతు,మండల మహిళా పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు,మోర్చా అధ్యక్షురాలు అర్చన, ఓ బి సి మండల కార్యదర్శి అంకం రాజు,సీనియర్ నాయకులు నరసింహారెడ్డి,మండల నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ నిర్వహణ

### - కలియుగంలో అవతరించిన దేవదేవుడు అయ్యప్ప స్వామి
### - స్వామివారికి కన్నెస్వామి అంటే అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతి ప్రదాయకం







చౌటుప్పల్ జనవరి1 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప పదునెట్టంబడి, మహ పడిపూజన మరియు అన్నప్రసాద వితరణ గుండెబోయిన వెంకటేష్ యాదవ్ గురుస్వామి-లావణ్య కుటుంబ సభ్యులుమరియు నిమ్మల నరసింహ గౌడ్- అండాలు దంపతులు నిర్వహించారు.ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి కరకమలముల చేత నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతూ మహిషి అనే రాక్షసిని చంపటానికే హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కలియుగంలో అవతరించినాడన్నారు.శరణం అయ్యప్ప అని నామస్మరణ చేస్తే అయ్యప్ప అనుగ్రహం ఎల్లప్పుడూ మనకు మన కుటుంబానికి ఉంటుంది. మొదటిసారి అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములను కన్నె స్వామి అంటారు. కన్నె స్వామిలు అంటే స్వామివారికి ఎంతో ప్రీతి పధాయకం. అయ్యప్ప స్వామి నిత్య బ్రహ్మచారి కలియుగంలో అవతరించిన దేవదేవుడు.మాలిక పురోత్తమ్మకు మాట ఇచ్చిన ప్రకారం నా దర్శనానికి కన్నె స్వాములు రానప్పుడు పెళ్లి చేసుకుంటానని వరం ఇచ్చినాడు.ప్రతి సంవత్సరం శబరిమలలో పెండ్లికి సంబంధించిన ఘట్టం ఊరేగింపుగా అంబారిపై మాలికాపురోత్తమ అమ్మవారిని శరణు గుత్తి వరకు తీసుకువెళ్లి ఈ సంవత్సరం కన్నెస్వాములు నా దర్శనానికి వచ్చినారని చూపిస్తారు.తర్వాత స్వామివారి పదునెట్టంబడి వద్ద పందల రాజ వంశానికి చెందినవారు మాలిక పురోత్తమ అమ్మవారి వంశానికి చెందినవారికి వివాహానికి సంబంధించిన అంశం చర్చిస్తారు.ఆ సమయంలో ఏనుగు ఏడుస్తూ ఉంటే కంటి నుండి నీటి బొట్టులు కారుతాయి.ఆ సమయంలో దర్శనానికి వెళ్లిన భక్తులు చూస్తారు అన్నారు. పదునెట్టాంబడికి మహా పడిపూజ చేసిన గుండబోయిన వెంకటేశ్ యాదవ్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప అనుగ్రహం లేనిదే శబరి మలయాత్ర నాకు సాధ్యం కాలేదు అన్నారు.ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గుప్తా గురు స్వామి, గురుస్వాములు దేవాలయం ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, స్వాములు దేవలపల్లి గోవర్ధన్ రెడ్డి,అంతటి రాము గౌడ్,సుక్క సుదర్శన్,ఎలుగుబెల్లి అనిల్ కుమార్,పెద్దగోని రమేష్ గౌడ్,కుంటల శశికాంత్,బోరెం రాజశేఖర్ రెడ్డి, గుండెబోయిన అంజయ్య యాదవ్,బోరేం దయాకర్ రెడ్డి,కందుల యాదయ్య, పాశం కృష్ణ,పాలమకుల అశోక్,రాందాస్,దోర్నాల పాండు,కడారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు

### - కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
### - కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు కార్యకర్తలు నాయకులు



చౌటుప్పల్,జనవరి 1 (నిజం చెపుతాం):2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులోని తన నివాసంలో వేద పండితులు నూతన సంవత్సరం సందర్భంగా రాజగోపాల్ రెడ్డికి వేద ఆశీర్వచనం చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు, నారాయణపూర్, చౌటుప్పల్ తో పాటు పలు మండలాల నాయకులు,రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు,నాయకులు రాజ్ గోపాల్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఈ సంవత్సరం అందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని,తాము అనుకున్న పనిలో విజయం సాధించాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు...

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 01 (నిజం చెపుతాం)శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రస్తారోకోలు,నిరసనలు,ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా,ప్రజా ధనానికి నష్టం కల్గించే,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కొత్త సంవత్సరనా యాదగిరి గుట్టకు పోటెత్తిన భక్తులు



యాదగిరిగుట్ట,జనవరి1 (నిజంచెపుతాం) నూతన సంవత్సరం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఈ క్రమంలో స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటలు, ప్రత్యేక దర్శనానికి రెండు గంటలు సమయం పడుతోంది. స్వామి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లో బారులు తీరారు. కొత్త సంవత్సర వేడుకలకు భారీగా తరలివచ్చే భక్తులకు అనుగుణంగా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు.

# అనాధ పిల్లలకు చేయూత




రాజపేట,జనవరి1(నిజంచెపుతాం) మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన బర్ల బాల్ నర్సు ఇటీవల మృతి చెందగా ఆయన భార్య కూడా ఏడాది క్రితమే మృతి చెందడంతో వారిద్దరి పిల్లలు అనాధలుగా మారారు.కాగా బాల్ నర్సు మిత్రుడు కర్రె వెంకటయ్య తోటి మిత్రులు కలిసి రూ. 50 వేల ఫిక్స్ డిపాజిట్ ను బాల్ నర్సు కూతురు నికిష భవిష్యత్ అవసరాల నిమిత్తం ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ అందజేశారు.అంతేకాకుండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డిలు రూ. 5వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు లభించాలి: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్, జనవరి 01,( నిజం న్యూస్ నకిరేకల్):నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నకిరేకల్ పట్టణంలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు,ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని నూతన సంవత్సరం సందర్భంగా ఆకాంక్షించారు.ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని కోరుకున్నారు. 2024 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ,2025 లోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ.. మరోసారి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మనోహర పంతులు జయంతి వేడుకలు



చౌటుప్పల్ జనవరి1 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివేకానంద కోచింగ్ సెంటర లో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, కీర్తిశేషులు వేమవరం మనోహర్ పంతులు 105వ జయంతి వేడుకలు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాయులు ఆందోజు నాగభూషణం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనోహర్ పంతులు స్వతంత్ర సమరయోధునిగానే కాకుండా బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని,జీవితాంతం తాను సమాజం గూర్చే ఆలోచించడాని వారి జీవితం నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.అనంతరం కార్యక్రమ నిర్వాహకులు చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమం లో కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్,అధ్యాపకులు పబ్బతి సిద్ధార్థ,టి.మానస, అమీషా,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే వేగశన

### - నరేంద్ర వర్మ రాజు తో ప్రజలు, అధికారులు



బాపట్ల జిల్లా (నిజం చెపుతాం) నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బాపట్ల నియోజకవర్గం నందు ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మను పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు ,బాపట్ల ప్రజలు ,అధికారులు కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ సహకారంతో బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిపేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బాపట్ల మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తానని బాపట్ల టూరిజం డెవలప్మెంట్ కి అడ్డాగా అభివృద్ధి చేస్తానని, విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ కూటమి నాయకులు ,బాపట్ల ప్రజలు , అధికారులు పాల్గొన్నారు

# జనసేన నేత మర్రెడ్డిని కలిసిన మెళ్లూరు జనసేన నాయకులు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు,)(చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్..)జనవరి 1..నిజం చెపుతాం న్యూస్..నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని పిఠాపురం నందు జనసేన ముఖ్యనేత మర్రెడ్డి శ్రీనివాసరావుని మెళ్ళూరు గ్రామానికి చెందిన జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మర్రెడ్డికి ఆత్మీయ సత్కారం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి సత్య సాయిరాం,సి హెచ్. కృష్ణ బాబు ,డి.నాగబాబు, కె. నాగ సూరన్న, గోపిశెట్టి కృష్ణ, ముత్యం వీరబాబు,యరుబండి వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ... గ్రామస్థాయిలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# నూతన సంవత్సరంలో రాష్ట్రం స్వర్ణాంధ్ర కానుంది. - మంత్రి సుభాష్

## - మంత్రి సుభాష్ కి శుభాకాంక్షల వెల్లువ..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం, )చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్..జనవరి 1 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి వచ్చిన వారితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం లోని వివిఎస్ఎం కళాశాల ప్రాంగణం జనసంద్రంలా మారింది. ఒక ప్రక్క అధికారులు, మరోపక్క కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులుతో కళాశాల ప్రాంగణం సందడి పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నాయకులు, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ కి శుభాకాంక్షలు తెలిపేందుకు కూటమి నాయకులు, ప్రజలు, అభిమానులు పోటీపడ్డారు. ఒక దశలో ప్రజలను నియంత్రించటం కష్టతరమైంది. పోలీసుల సహకారంతో కార్యక్రమం ఆద్యంతం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ...స్వర్ణాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్ర%శీ% స్వర్ణాంధ్ర అవుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ గారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరం అందరికీ ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు. 2024 లో సంవత్సరంలో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది అన్నారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేసి, పేదవాడి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచామన్నారు. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపామన్నారు. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం అన్నారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు కృషితో నాంది పలికామన్నారు. 'స్వర్ణాంధ్ర-2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని- ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరికి సహకారంతో చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఉన్న అవకాశలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానం



## - సంపాదించుకోవాలని ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ నారాయణ రావు పేర్కొన్నారు....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) జనవరి 1 :-... బుధవారం నూతన సంవత్సర వేడుకులను పురస్కరించుకుని కాకినాడ సిటీ వాడబలిజ మత్స్యకార అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పమాలలేసి, దుశాల్వాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగడం ప్రతీ ఒక్కరు అలవర్చుకోవాలని హితవు పలికారు. వాడబలిజ మత్స్యకారుల అభివృద్ధి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త సంవత్సరం అందిరికి మేలు, మంచి చేయాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా వాడబలిజ మత్స్య కార అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలపల్లి కామరాజు మాట్లాడుతూ తమ ఆవిర్భావానికి సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్సీ పద్మ శ్రీ నారాయణ రావు కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చుక్కా నూకరాజు, సెక్రటరీ గరికిన సతీష్ బాబు, ట్రెజరర్ లయన్ పిరిది మంగరాజు, పెద్దలు బడేగోవింద్, పేర్ల రజిని తదితరులు ఉన్నారు.

# సిఐటియు కార్యకర్త రొంగల ఈశ్వరరావు అక్రమ అరెస్టును ఖండించండి. సిఐటియు పిలుపు

## - సిఐటియు కార్యకర్త రొంగల ఈశ్వరరావు అక్రమ అరెస్టును ఖండించండి. సిఐటియు పిలుపుకార్మికులకు న్యాయం కోరితే, అరెస్టు చేయించడం దుర్మార్గం

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, చిన్నింపేట గ్రామం నిజం బ్యూరో( రామరాజు) జనవరి 1 :-.. కాకినాడ కసిరిపేట నందు అనుమతులు లేకుండా మూసివేసిన ఇంటర్ స్నాక్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతూ 45 రోజుల నుండి కార్మికులు చేస్తున్న శాంతియుత ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న సిఐటియు కాకినాడ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజకుమార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.వివరాల్లోకెళితే జర్మనీ దేశానికి చెందిన మల్టీ నేషనల్ కంపెనీ ఇంటర్ స్నాక్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను మూసివేస్తున్నట్లు 2024 అక్టోబర్ 29న యాజమాన్యం నోటీసు అందించిన నాటినుండి కార్మికులు ఉపాధి భద్రత కోరుతూ ఆందోళన బాట పట్టారు. గత 45 రోజుల నుండి మూసివేసిన పరిశ్రమను తెరిపించాలని కార్మికులు చేస్తున్న ఆందోళనను విచ్ఛిన్నం చేయాలని యాజమాన్యం, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కయి ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న సిఐటియు నాయకుడైన రొంగల ఈశ్వరరావుపై అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. ఉన్న ఉపాధి పోయిన కార్మికులకు న్యాయం కోరితే అక్రమ కేసులు పెట్టి వేధించడం వెనుక ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పాత్రపై కార్మికులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ తెలుగుదేశం గెలుపుకు కృషిచేసిన కార్యకర్తలనికూడా చూడకుండా ఇలా యాజమాన్యంతో మిలాఖత్ అయ్యి సొంతపార్టీ కార్యకర్తలకు అన్యాయం చేయడానికి యాజమాన్యం ఇచ్చిన ముడుపులే కారణమని ఆరోపించారు. తక్షణం బేషరతుగా రొంగల ఈశ్వరరావుని విడుదల చేసి అక్రమ కేసులు ఎత్తివేయాలని, అనుమతులు లేకుండా మూసివేసిన పరిశ్రమను తెరిపించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ విడుదల చేసిన ఆర్డీఓ అఖిల



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్.. జనవరి 1..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ ని పట్టణ ఆర్డీఓ డి. అఖిల బుధవారం విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆర్డీఓ అఖిల మాట్లాడుతూ... విద్యార్థుల సృజనాత్మకను ప్రోత్సాహించేలా మ్యాగజైన్ ని రూపొందించడం మంచి ప్రయత్నం అన్నారు.ఈ సందర్భంగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి రావు,మాట్లాడుతూ.... గతములో ప్రతీ సంవత్సరం మ్యాగజైన్ రూపొందించడం జరిగేదని, మళ్ళీ ఈ సంవత్సరం ఆ సంప్రదాయం పునః ప్రారంభించడం సంతోషదాయకం అని అన్నారు.అనంతరం కాకినాడ వేగా జ్యువెలర్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు హుషారుగా సాగాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వేంకటేశ్వర్లు, ఇంటర్ కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరితో హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం. చిట్టిబాబు, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన పథకాలన్నీ తక్షణమే అమలు చేయాలి

## - మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువు

కాకినాడ, జనవరి 1 (నిజం ప్రతినిధి): ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఉదయం స్థానిక వీర కమల్ థియేటర్ వద్ద ఏఐటియుసి నగర కార్యదర్శి టీ. అన్నవరం అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ విద్య, వైద్య సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందాలని, నిండు నూరేళ్లు జీవించాలని, ఇలాంటి వేడుకలు ఎన్నెన్నో జరుపుకోవాలని ప్రజా సంఘాల బాధ్యులు అందరికీ విప్లవ అభినందన తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన పథకాలాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి దద్దెనెక్కారని కానీ పథకాల మాత్రం ఇప్పటివరకు అమలు చేయలేదని, పథకాల అమలు చేయకపోతే ప్రజలు ప్రభుత్వంపై తిరిగిపాటు చేస్తారని, ప్రజలపై భారం మోపేందుకు సిద్ధమవుతున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపులు ఉపసంహరించుకోవాలని, సర్ చార్జీల పేరుతో వసూలు చేస్తున్న విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని, నిత్యవసర వస్తువులపై అధిక ధరలు నియంత్రించాలని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాల అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి 5 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ సదుపాయం కల్పించి వారిని ఆదుకోవాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారంగా సంక్షేమ బోర్డును యధావిధిగా పున ప్రారంభించి, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ప్రసాదన్నారు. సెస్ రూపంలో వసూలు చేస్తున్న 1 శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని ఆయన అన్నారు. మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువైందని, గుడికి, బడికి మినిమం దూరం లేకుండా మద్యం అమ్మకాల షాపులకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని, మద్యం అమ్మకాలపై సమయపాలన లేకుండా 24 గంటలు మద్యం అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, గత ప్రభుత్వంలో కొంతవరకు మద్యాన్ని అరికట్టిందని, కానీ ఈ ప్రభుత్వంలో కాకినాడలో కొండయ్య పాలెం, గాంధీనగర్, రామారావు పేట తదితర ప్రాంతాల్లో తెల్లవారులు అమ్ముతున్న ఎక్సేంజ్ అధికారులు పట్టించుకోవడంలేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను విధుల నుండి బహిష్కరించాలని ప్రసాదన్నారు. ఈ నూతన సంవత్సరంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ప్రవేశపెట్టిన పథకాలు అమలు దిశగా పాలన కొనసాగించాలని, లేకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతామని ప్రసాదన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.రామయ్య, అప్పన్న, కటారి సత్యనారాయణ, వెలుగుబంట్ల శ్రీనివాసరావు, బాబ్జి, అర్జున్ రావు, సూర్య ప్రకాష్, శ్రీరంగం శ్రీనివాస్, జనపల్లి అప్పన్న, లక్ష్మణ్, చిట్టిబాబు, ప్రసాద్, శ్రీను, రాంబాబు, శివ, అన్నవరం, మధు తదితరులు పాల్గొన్నారు.





# దుప్పట్ల పంపిణీ...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 1:-.. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో పి జనార్ధన్ రావు- శ్రీ కళ దంపతులు తమ పెళ్ళి రోజును పురస్కరించుకుని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ వివాహ దినోత్సవాన్ని ఆడంబరంగా చేసుకునే అవకాశం ఉన్నా పేద కుటుంబాలకు చెందిన వృద్ధుల సమక్షంలో పెళ్లి రోజులు జరుపుకొని వారి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్న దంపతులు అభినందనీయులని అన్నారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ జనవరి 1న ఆ దంపతుల వివాహం జరగడం చాలా విశేషమని అన్నారు .ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఎస్ శ్రీ నగేష్ ,రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా కే వన్నెతెచ్చిన కమ్యూనిస్టు కామ్రేడ్ కుడుపూడి సూర్యనారాయణ

## - 22 వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య భవన్ లో నివాళి

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 1బీ:-..కామ్రేడ్ కుడుపూడి సూర్యనారాయణ 22 వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం సుందరయ్య భవన్ లో ఘనంగా నివాళులు అర్పించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, అంబెడ్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి. బేబిరాణి, నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజులు ముందుగా కుడుపూడి సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న సూర్యనారాయణ పనిచేసిన ప్రతిచోటా అభ్యుదయ భావాల వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. సిపిఎం ఇంద్రపాలెం గ్రామ శాఖ కార్యదర్శిగా, కాకినాడ పట్టణ కమిటీ సభ్యులు గా సూర్యనారాయణ ఎనలేని సేవలు చేసారని కొనియాడారు. ప్రజాశక్తి దినపత్రిక సర్క్యులేషన్ లో, ప్రజాశక్తి అభ్యుదయ సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో తనదైనశైలిలో కృషి చేసారని తెలిపారు. గొప్ప మానవతావాది గా సూర్యనారాయణ ఆచరణ నేటితరం అమలు చేయాలన్నారు. ఏడుపదుల వయసులో కూడా అత్యంత క్రమశిక్షణ తో వివిధ ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. ఎర్రజెండా కే వన్నె తెచ్చిన సూర్యనారాయణ స్ఫూర్తితో కాకినాడ నగరంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం నగర పలివెల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. రాజ్ కుమార్, సిహెచ్. రమణి, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణ లతో పాటు కె. వీరబాబు, కె. సత్తిబాబు, పాలిక రాజేంద్ర ప్రసాద్, చంద్రావతి, వీరవేణి, బేబి తదితరులు పాల్గొన్నారు..



# జగ్గంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 1:- జగ్గంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు ఇంటి వద్ద జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి మారిశెట్టి భద్రం పాపారత్నం ఇంటి వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు ఇంటి వద్ద జేవియర్ గ్రూప్స్ అధినేత టిడిపి యువనేత జీను మణిబాబు ఇంటి వద్ద, జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు ఇంటి వద్ద, జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు ఇంటి వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు కోలాహలంగా నాయకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఈ 2025 సంవత్సరంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో జగ్గంపేట ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



# వినూత్న రీతిలో ఆనంద నిలయం విద్యార్థుల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**- కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు.**

కాకినాడ, జనవరి 1 (నిజం ప్రతినిధి):నూతన సంవత్సరంలో కాకినాడ జిల్లా అందరి భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించి, దేశ రాష్ట్ర అభివృద్ధిలో కాకినాడ జిల్లా కీలక భూమి గ్రహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాల వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన ఆనంద నిలయం వసతి గృహం విద్యార్థుల నడుమ జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ జీ. శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. వినూత్న రీతిలో ఆనంద నిలయం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పండ్లు ఇతర వస్తువులు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం నూతన సంవత్సరం 2025 సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాలతో పరస్పర శుభాకాంక్షలతో జరిగాయి. ఈ సందర్భంగా శాసనమండలి



సభ్యులు కర్రి పద్మశ్రీ, కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లాకు చెందిన పలు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉన్నాతాధికారులు, పలువురు రెవిన్యూ, పోలీస్ ఉన్నతాధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, పలువురు మండలస్థాయి అధికారులు, ప్రజలు పెద్దఎత్తున జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, టవల్స్ ఇతర కాస్మటిక్స్ వస్తువులు, పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన



సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పురోహితులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కొత్త ఆశయాలు, కొత్త అవకాశాలతో సరికొత్త ఆనందాలతో అందరి జీవితాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోని అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాఘంనుండి భక్తుల గృహాల్లో శ్రీత్రినాథవ్రతం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) జనవరి 1:-.. నూతనసంవత్సరంసందర్భంగా స్వయంభూ భోగి గణపతి పీఠంలో మాఘ మాసం నుండి శ్రీత్రినాథ వ్రతం జరుగుతుందని పీఠం తెలియజేసింది. శ్రీవారి సేవా సమాజం ఆధ్వర్యాన ప్రతి నెల రెండవ ఆదివారం నాడు సాయంసంధ్యవేళ 3వ ఘాము లో పీఠం ఆరాధకుల భక్తుల గృహాల్లో బ్రహ్మ విష్ణు మహేశ్వర త్రిమూర్త్యాత్మక స్వరూప స్వయంభూ భోగి గణపతి ఆరాధనగా త్రినాథ వ్రతపూజ ఆధ్యాత్మిక వేత్తలతో సాధు సంపత్తులతో సత్సంగ నిర్వహణ ఘనంగా తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు వరలక్ష్మీ దంపతులు తెలియ జేసారు. కొత్త సంవత్సరం సందర్భం గా పంచామృతాలను పంపిణీ చేసారు.

# కాకినాడ ప్రెస్ క్లబ్ కాకినాడ...




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 1:-.. కాకినాడ ప్రెస్ క్లబ్లో 2025 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కాకినాడ రామారావు పేటలో ఉన్న కాకినాడ ప్రెస్ క్లబ్లో నూతన సంవత్సర సందర్భంగా కేకును కట్ చేసి పలువురికి పంచారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ఒకరికి ఒకరు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పీఏ రామారావు, జి శోభన్ బాబులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టరుకు వేదాశీర్వచనం...



కాకినాడ.. కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 1:-..నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి కి వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డీఎల్వి. రమేష్ బాబు,ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కలెక్టర్ ను ఆయన ఛాంబరులో మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.శాలువా కప్పి నోటు పుస్తకాలు, సత్యనారాయణ స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో కె.వెంకట్రావు లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనాపురం భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**- భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన అధ్యక్షులుగా కీసరి శివ ఎన్నిక**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జనవరి 1(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు.అనంతరం నూతన సంవత్సరంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు.కోనాపురం భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు కీసరి శివ, ఉపాధ్యక్షులు పోతరాజు కొమ్మాలు, కోశాధికారి కొమ్మ రమేష్, కార్యదర్శి అన్నబోయిన నాగరాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మాట్లాడుతూ:భవన నిర్మాణ సమయంలో కార్మికుల ప్రాణాలకు గ్యారెంటీ లేదని, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని, మరణించిన భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కీసరి కృష్ణ, కీసరి బాబు, కీసరి సదయ్య, మడత రవి, పోతరాజు సదయ్య, పోతరాజు మల్లేష్, ఎండి రాజు, దొంగల మల్లయ్య, అన్నబోయిన సాంబయ్య, జన్ను రాజేష్, కన్నం కళ్యాణ్, జున్ను రమేష్ పాల్గొన్నారు.

# డిజేఎఫ్ 5వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ...



నిజం చెపుతాం. రామగుండం జనవరి 1.జర్నలిస్టుల రాష్ట్ర మహాసభ ఛలో కరీంనగర్ పెద్దపల్లి జిల్లా: రామగుండము నియోజకవర్గం లో జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి,జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షుడు మోటపలుకుల.వెంకట్,రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కోల శ్రీనివాస్ పిలుపుమేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా, డిజేఎఫ్ ఉపాధ్యక్షులు కన్నూరి రాజు ఆధ్వర్యంలో... స్థానిక రామగుండం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో.. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డీజేఎఫ్ యూనియన్ కలిసి, వారికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపి, డీజేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జాతీయ కమిటీగా ఏర్పాటు అయినా డీజేఎఫ్ డెమొక్రటి జర్నలిస్టు ఫెడరేషన్ విలేకరుల హక్కుల కోసం, విలేకరులకు ప్రభుత్వం నుండి రావలసిన ఉచిత విద్య,వైద్యం అనే నినాదంతో... జనవరి 10వ తేదీ నాడు ఉద్యమాల పోరుగడ్డ మన కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డిజేఎఫ్ సమావేశానికి జాతీయ,రాష్ట్ర వివిధ జిల్లాల విలేకరులు అధిక సంఖ్యలో సభ కు రావాలని,విలేకరుల హక్కుల కోసమే ప్రతి నిమిషం పోరాటం చేస్తున్నటువంటి డిజేఎఫ్ మహాసభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి వందలాదిగా...వేలాదిగా డిజేఎఫ్ విలేఖరులు హక్కుల కోసం ప్రజా శ్రేయస్సు కోసం పోరాడే విలేకరులకు ఎంతైనా తమ హక్కుల కోసం పోరాడే సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో... డిజేఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కన్నూరి రాజు,పోలుదాసరి రజిత,శివరాజ్ కుమార్, పోతుల జాన్,గూడూరి లవన్ కుమార్, మధ%శీ%శెట్టి సురేష్ కుమార్, సదానందం,పాల్గొని పిలుపునిచ్చారు

# సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె డిమాండ్




ఏటూరునాగారం జనవరి01 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: పెరిగిన హమాలిరేట్ల జీవోను వెంటనే విడుదల చేసి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని జనవరి 1 2024వ సంవత్సరం పెంచిన బకాయిలు విడుదల చేసి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే బీమా సౌకర్యం కల్పించాలని అలాగే పిఎఫ్ సౌకర్యంతో పాటు ఏటూరు నాగారం ఎం ఎల్ ఎస్ లో పనిచేస్తున్న హమాలీల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏటూరు నాగారం హమాలీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరువధిక సమ్మెలో పాల్గొన్నవారు వెల్దండి కొమరయ్య,దానం బిక్షపతి, వెల్లండి రమేష్, మాటేటి కుమార్, అక్కనపెల్లి రవి, పానికంటి శ్రీధర్, బొద్దుల రాజు, దాడిచర్ల బాబు, పోస సురేష్, చిటమట శ్రీను ఉన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ని ప్రారంభించిన మాజీ కో అప్షన్ సభ్యురాలు వలియాబి



ఏటూరునాగారం జనవరి01 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండలం ఆకుల వారి ఘణ పూర్ లోని జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ ఎలియాజర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 నూతన సంవత్సర వేడుకలకు హాజరై అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసి మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మాజీ జడ్పీటీసీ, జడ్పీ కో-ఆప్షన్ వలీయబీ సలీమ్ వారు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అలాగే మంచి చెడులను కష్టసుఖాలను సమానంగా స్వీకరించే స్థితి ప్రజ్ఞాతను అలవర్చుకొని ఆశవాహ దృక్పదంతో ముందుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ దంపతులు మరియు సాల్మన్ రాజ్ బ్యాలా ఫిలిప్స్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వేలేరు మండల మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్



వేలేరు జనవరి 1(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా ఈరోజు హనుమకొండ లోని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి నివాసంలో వేలేరు మండల మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఎమ్మెల్యే దొంతి ని కలిసిన పత్తి నాయక్ తండా వాసులు...



చెన్నారావుపేట్ రిపోర్టర్ డిసెంబర్ 1(నిజం చెపుతాము )ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పత్తి నాయక్ తండా వాసులు కలిసారు..మేము మీతో చేయు మనవి ఏమనగా .. పత్తి నాయక్ తండాను తిరిగి మా పాత గ్రామపంచాయతీ అమీనాబాద్ లో విలీనం చేయగలరని ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని కలిసి విన్నవించుకోవడం జరిగింది ఉమ్మడి గ్రామపంచాయతీ ఉన్నప్పుడు మేము అన్ని రకాల అభివృద్ధి జరిగిందని కొందరు పనిగట్టుకుని కుటుంబ పాలన వారసత్వ రాజకీయాల కోసం స్వార్థంతో ఆలోచిస్తూ అసత్య ఆరోపణ చేస్తూన్నారని అన్నారు. దయచేసి మా గ్రామ పంచాయతీని ఉమ్మడి గ్రామపంచాయతీ అమీనాబాద్ లో కల్పగలరని ఎమ్మెల్యే ని కోరినాము.. ఎమ్మెల్యే అన్ని విధాలు ఆలోచించి న్యాయం చేస్తానని తెలపడం జరిగింది..ఈ కార్యక్రమంలో దరావత్ రాములు రఘు రవి భీమా నరేష్ రమేష్ స్వామి విజయ్ గణేష్ శంకర్ గోపి సింగ్ తదితరులు పాల్గొన్నారు...

# గిరిజనుల సుపరిపాలనకు తూట్లు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిఆర్ఎస్ నాయకులు బాదావత్ కిషన్ నాయక్**



నర్సింహులపేట,జనవరి01 నిజం చెప్తాంనరసింహులపేట మండలంలోగిరిజనుల సుపరిపాలనకు తూట్లు పెడుతూ,అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని బిఆర్ఎస్ నాయకుడు బాదావత్ కిషన్ నాయక్ తీవ్రంగా విమర్శించారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాధవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గోల్భా బొడ్కా తండాను వేరే గ్రామ పంచాయతీలోకి విలీనం చేయాలనే చర్యలను తీవ్రంగా ఖండించారు.గత ప్రభుత్వం తండాలు ఆత్మగౌరవం,స్వయం ప్రతిపత్తితో బతకాలనే ఉద్దేశంతో నాడు దండాలను గ్రామ పంచాయతీలుగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మార్చినట్టు తెలిపారు.తండాలకు రోడ్లు,వివిధ దశల్లో ఉన్న రోడ్డు పనులను వెనక్కి నెట్టి తండాల అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.తండా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా,కనీసం గ్రామ సభ కూడా నిర్వహించకుండా ఏకపక్షంగా రాజకీయాలకు లబ్ధి కొరకు విలీనం చేస్తున్నారని అన్నారు.ప్రజల అభిప్రాయం తెలుసుకొని వారికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.తండాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొనడం జరిగింది

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తెలంగాణా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు కేంద్రియ విద్యాలయం స్కూల్స్ స్థల పరిశీలన



చెన్నారావుపేట్ రిపోర్టర్ డిసెంబర్ 1(నిజం చెపుతాము )చెన్నారావుపేట మండలం అమినాబాద్ గ్రామంలో నిర్మాణం చేయనున్న తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు కేంద్రియ విద్యాలయం స్కూల్స్ ఏర్పాటు చేయనున్న స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించిన నర్సంపేట గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మరియు నియోజకవర్గ నాయకులు మండలనాయకులు గ్రామ నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా అధ్యక్షురాలకు జన్మదిన శుభాకాంక్షలు



నర్సింహులపేట జనవరి 01 నిజం చెబుతాం నరసింహుల పేట మండల పెద్ద నాగారం మరియు మరియు పెద్దనాగరం స్టేజి బిఆర్ ఎస్ నాయకులుహబూబాబాద్ లో జరిగిన మాజీయంపి, మాజీఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసిన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు మాలోత్ కవిత జన్మదినం సందర్భంగా టీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మాలోత్ కవితక్క గారి జన్మదిన సందర్భంగా వారి ఇంటి వద్ద కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెదనాగారం స్టేజి పార్టీ అధ్యక్షులు అల్లిపురాం రవీందర్ రెడ్డి పెద్దనాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు గుజ్జి వీరస్వామి జైపాల్ రెడ్డి విక్రమ్ వెంకన్న తదితరులు పాల్గొని.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి01, (నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోమహబూబాబాద్ మాజీ ఎంపిభారాస జిల్లా అధ్యక్షుల కవితబిమాలోత్ జన్మదిన వేడుకలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఎమ్మెల్సీ తకళ్లపల్లి రవీందర్ రావు, హాజరై కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించారు.కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న,జిల్లా నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి,ముత్యం వెంకన్న , ఎక్సజిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ పాషా,తెల్ల శ్రీనివాస్,వార్డు సభ్యులు మర్నేని రఘు,దాసరి అర్పిక రావిష్,డౌలాగర్ శంకర్,షేక్.ఖలిల్,సలీం,రవిష్,అంబాల శివ కుమార్ నర్సింగ్ వెంకన్న,లునవత్ అశోక్ ,జెర్రిపోతుల వెంకన్న,మంగళంపల్లి కన్నా, కొండపల్లి కరుణాకర్, మర్నేని కిరణ్,పొన్నాల యుగేందర్,అసిఫ్ అలీ,గుండు సులోచన, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# చెన్నారావుపేట నెక్కొండ మండల లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి



చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 1(నిజం చెపుతాము ) వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట,నెక్కొండ మండలాల ప్రజలకు, నాయకులకు ,అధికారులకు, యువతకు, కర్షకులకు, కార్మికులకు, రైతాంగానికి చెన్నారావుపేట సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి 2025 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంట ఆనందం ఇవ్వాలని పశు వులు,పాడిపంటలు సిరి సంపదలు కలిగి ఆనందం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు,లక్ష్యాలు, విజయాలు సాధించాలని విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని ముఖ్యంగా ప్రతి రైతు సిరి సంపదలు కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ 2025 సంవత్సరంకు స్వాగతిస్తూ చెన్నారావుపేట,నెక్కొండ రెండు మండలాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వర్ధక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి జనవరి 1 నిజం చెపుతాం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తుంగతుర్తి మండల వర్తక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి సెంటర్లో మండల వర్తక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సీనియర్ సభ్యులు బండారు దయాకర్ ఓరుగంటి అశోక్, సంజీవ, పెండం శశి ఓరుగంటి సుభాష్ ఓరుగంటి శ్రీనివాస్, మధు రఘు ,ఉమేష్ రామ్మూర్తి అంబటి రాములు తదితరులు పాల్గొన్నారు..

# బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన వీరుడు మారోజు వీరన్న...

**- ఘనంగా మారోజు వీరన్న జయంతి వేడుకలు**

**- సిపియు ఎస్ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న**



తుంగతుర్తి, జనవరి 1 నిజం చెపుతాంభౌగోళిక తెలంగాణ కాదు ప్రజాస్వామిక తెలంగాణ కావాలని దళితబహుజనులను బలమైన సామాజిక, రాజకీయ, నిర్ణయాత్మక రాజ్యాధికార శక్తిగా మార్చడానికి తన శక్తినంతా ధారబోసిన వ్యక్తి కామ్రేడ్ మారోజు వీరన్న అని సిపియుఎస్ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న అన్నారు. కామ్రేడ్ మారోజు వీరన్న 63 వ జయంతి సందర్భంగా బుధవారం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో పార్టీ జిల్లా కార్యదర్శి మట్టపల్లి లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న హాజరై వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ వెంకన్న మాట్లాడుతూ...తెలంగాణ మహాసభ ద్వారా దళితులను,బీసీలను, ఆదివాసీలను, మహిళలను, మైనార్టీలను ఐక్య పోరాటాల్లోకి తీసుకరావాలని సిద్ధాంతీకరించి హక్కుల సంఘాలను ఏర్పాటు చేసి మరీ సంఘ సేవకు ఊపిరిపోశారన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, దళిత ఉద్యమం, రిజర్వేషన్ పోరాటఉద్యమాలలో, మండల్ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.రిజర్వేషన్లను వ్యతిరేకించిన మండల్ శక్తులకు వ్యతిరేకంగా అణగారిన కులాలను సమీకరించేందుకు విద్యార్థి ఉద్యమ నేతగా తన వంతు కృషి చేసిన మహనీయుడు కామ్రేడ్ వీరన్న అన్నారు. సూర్యాపేట పట్టణంలో వేలాది మందితో తెలంగాణ రాష్ట్ర సదస్సు నిర్వహించి, ప్రత్యేక రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమానికి విత్తానాలు చల్లారని అన్నారు. మారోజు వీరన్న నమ్మిన మట్టి మనుషులు కాలు కలిపి జెండా పట్టిన ప్రతిరోజు.. మారోజు జయంతేనని అన్నారు. మారోజు వీరన్న జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా వీరన్న అభిమానులు విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ.. మా వాడలో మా రాజ్యం లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మట్టపల్లి యాదయ్య, వెంకన్న, కార్యకర్తలు, వీరన్న సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు...

# ధనుర్మాస ఉత్సవాలకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డినిఆహ్వానించిన ఆలయ కమిటీ...



హుజూర్ నగర్ జనవరి 1 నిజం చెపుతాం న్యూస్ ధనుర్మాస ఉత్సవములను పురస్కరించుకుని శ్రీ గోదా అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని హుజుర్ నగర్ వారి క్యాంపు కార్యాలయములో కలసి వారికి ఆహ్వాన పత్రిక ఇచ్చి నూతన సంవత్సరము సందర్భముగా శాలువా, తులసి మాలతో సత్కరించి ఆలయ అర్చకులతో వేద ఆశీర్వచనం చేయించనైనది. ఈ కార్యక్రమములో దేవస్థాన ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు గంధం అంజయ్య తీపిరిశెట్టి హరీష్ మేరిగ కవిత వేముల నరసింహారావు కోలా కృష్ణ ప్రసాద్ పెనుబల్లి హనుమంత రావు శ్రీనివాసాచార్యులు. యరగాని నాగన్న గౌడ్. దేశ్ ముఖ్ అరుణ్ కుమార్. మరియు ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణ్ రావు. కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సాయం అందజేత...



గరిడేపల్లి జనవరి 1 నిజం చెపుతాం న్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తురక చిన్న లింగయ్య రోడ్డు ప్రమాదము లో గాయపడిన కార్మికునికి ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం ఐ ఎఫ్ టి సి అనుబంధ సంస్థ గడ్డిపల్లి గ్రామానికి చెందిన కార్మికులు సంఘం అధ్యక్షులు గుంజ నరసింహ రావు ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ మరియు సభ్యులు తురక చిన్న లింగయ్య కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు ఈ సందర్భంగా గుంజా నరసింహారావు మాట్లాడుతూ తురక చిన్న లింగయ్య సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి తిరుగు ప్రయాణంలో ఒక్కసారి గేదెలు తగలడంతో కాలు విరిగినదని అతని కుటుంబం పోషణ కొరకు సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బత్తుల సైదులు, తురక శ్రీను ,పిట్టల అంజయ్య, ఎర్ర మాద విద్యాసాగర్, తురక పెద్ద లింగయ్య, షేక్ లాలు, శేఖర్, గుంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు...



**- ఉల్లాసంగా ఉత్సాహంగా నూతన సంవత్సర సంబరాలు.**

నేరేడుచర్ల, జనవరి 1( నిజం చెపుతాం న్యూస్): నూతన సంవత్సర వేడుకులను మండల, పట్టణ వ్యాప్తంగా అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ గృహాల ముందు నూతన సంవత్సరానికి స్వాగం పలుకుతూ ముగ్గులు వేసి అందంగా రంగులను తీర్చిదిద్దారు. యువకులు స్నేహితులతో కలిసి విందులు జరుపుకున్నారు. రాత్రి 12 గంటలకు నూతన సంవత్సర ప్రాంభం సమయంలో ఒకరినొకరు కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు -తెలుపుకున్నారు. వైన్స్ షాపులు, మిఠాయిల దుకాణాలు ముందు సందడి కనిపించింది. స్థానిక ఆలయాల్లో నూతన సంవత్సర ప్రారంబం సందర్భంగా ఆలయాలు భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు

# తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్




**- తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలు**

**- క్రీడాకారులను అభినందించిన జిల్లా క్రీడల అధికారి తులా రవి.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి01 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సీఎం కప్ 2024 హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ములుగు జిల్లా క్రీడాకారులు రెండు బ్రాంచ్ మెడల్స్ గెలుపొందారు.అండర్ 20 విభాగంలో జావెలిన్ త్రో లో పి. నిహారికషాట్ పుట్ జి వరుణ్ బ్రాంచ్ మేడం గెలుపొందడం జరిగినది.ఈ క్రీడాకారులను ములుగు జిల్లా క్రీడల అధికారి తుల రవి , జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కోచ్ లు /మేనేజర్స్ ఆదినారాయణ, రాజు, కుమారస్వామి, దేవేందర ,లావణ్య కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు, అధికారు లు తదితరులు అభినందించడం జరిగినది.

# చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ జనవరి 1 చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి చెందినారు మహమ్మద్ నగర్ మండలంలోని కొమ్మలంచ గ్రామ శివారులోని ఈ ఘటన చోటు చేసుకుంది స్థానిక ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం బాన్సువాడ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బెస్త సాయిలు 35 మహమ్మద్ నగర్ మండలం కొమ్మలంచ శివారులోని మంజీర నదిలో మంగళవారం చేపలు పట్టేందుకు వెళ్లా డు నదిలో చేపల వల కాళ్లకు చుట్టుకొని నీటిలో మృతి చెందినాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా

# మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన దావుల వీర ప్రసాద్



తుంగతుర్తి ప్రతినిధి జనవరి 1 నిజం చెపుతాం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ,నల్లగొండ పట్టణంలో తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా,, గాదరి కిశోర్ కుమార్ బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ జడ్పీటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ప్రజలు నూతన సంవత్సరము లో ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని కోరారు.

# బేరియం బాప్టిస్ట్ చర్చిలో చీరల పంపిణీ...



నెరేడుచెర్ల జనవరి 1 నిజం చెపుతాం న్యూస్: రైట్ అప్. బేరియం బాప్టిస్ట్ చర్చిలో చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరిత నూతన సంవత్సరం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ బజార్లో బేరీయన్ బాప్టిస్ట్ చర్చిలో మహిళలకు బుధవారం మున్సిపల్ చైర్మన్ బసలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరితలు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మహిళలకు బాప్టిస్ట్ బిలీవర్స్ చర్చ్ వారు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఒకటో వార్డు కౌన్సిలర్ కొనతం చిన్న వెంకటరెడ్డి కౌన్సిలర్ వేమూరి నాగవేణి నాయకురాలు కొనతం మంజుల బచ్చలకూరి సునంద చర్చి పాస్టర్ రీడ్జోన్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యపై ప్రత్యేక దృష్టి

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హుజూర్ నగర్ జనవరి 1 నిజం చెపుతాం న్యూస్రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు మొదటి దఫాలో 28,రెండో దఫాలో 26పాఠశాలల ఏర్పాటుఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనారిటీ విద్యార్థులతో పాటు ఇ.బి.సి విద్యార్థులకు అందుబాటులోకి ఉన్నత విద్యవసతిగృహాల డైట్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఊహించని రిటోలూ కాస్మొటిక్ చార్జీలు 200%నికి పెంచాం ఇకపై వసతిగృహాలలో సన్నబియ్యం భోజనంవృత్తి విద్యాకోర్సులపై ప్రత్యేక దృష్టిఅధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలోనే 11,000 ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకాలుమరికొద్ది రోజుల్లో మరో 6,000 వేల ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకాలుమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజుర్నగర్ సాంఘిక సంక్షేమ శాఖా పాఠశాల ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలువిద్యార్థులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహపంక్తి భోజనంమంత్రి ఉత్తమ్ తో తమ తమ భవిష్యత్ ఆశయాలను పంచుకున్న విద్యార్థులుఆద్యంతం ఆనందభరితంగా సాగిన వేడుకలుఅంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను వర్తమానానికి అందించాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర నీటిపారుదల, పౌర



సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారుప్రపంచం నలుమూలల ఎక్కడికి వెళ్లినా తెలంగాణా విద్యార్థి లోకం ఉన్నత శిఖరాలకు చేరాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టంచేశారుయస్సి,ఎస్టీ,బి.సి,మైనారిటీ విద్యార్థుల తో పాటు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని ఆయన వెల్లడించారుఅందులో భాగంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు అని ఆయన వెల్లడించారునూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజుర్నగర్ మిట్స్ సమీపంలోనీ సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు వారి వారి భవిష్యత్ ఉహాలపై విద్యార్థుల మనోభావాలను మంత్రి ఉత్తమ్ అడిగి తెలుసుకున్నారుఆద్యంతం ఆనందభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విద్యార్థులకు ఉపదేశించారుకురుంబాలకు దూరంగ ఉంటూ విద్యానభ్యసిస్తున్న విద్యార్థులు మంత్రి ఉత్తమ్ రాకను ఎంతగానో ఆస్వాదించారుఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సమీకృత పాఠశాలలను మొదటి దఫాలో 28 నియోజకవర్గ కేంద్రాలలో రెండో దఫాలో 26 నియోజకవర్గ కేంద్రాలలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారుగరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల రాష్ట్రానికి రోల్ మోడల్ అవుతుందన్నారుకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడం తో పాటు వారి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారుఅందులో భాగంగానే డైట్ చార్జీలను ఏకంగా 40% నికి పెంచడంతో పాటు కాస్మొటిక్ చార్జీలను 200%నికి పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారుఇకపై వసతిగృహాలలో ఉంటూ విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు సన్న బియ్యం భోజనం అందిస్తామన్నారుయం.బి.బి.ఎస్,ఐఐటీ వంటి వృత్తి విద్యాకోర్సులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారుకామన్ డైట్ మెనుతో 8 లక్షల మంది విద్యార్థులకు సురక్షితమైన పోషకాహారంతో కూడిన భోజనం అందిస్తున్నామన్నారు అధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలోనే 11,000 ఉపాధ్యాయ ఉద్యగ నియామకాలు జరిపామని మరికొద్ది రోజుల్లో మరో 6,000 ఉపాధ్యాయ ఉద్యగాలను భర్తీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారువిద్యార్థులతో సహపంక్తి భోజనం చేయడంతో పాటు వారి వారి భవిష్యత్ ను పంచుకోవడం ఆనంద దాయకంగా ఉందన్నారుసి.డి.ఎఫ్ నుండి 20 లక్షల కేటాయింపుఇదిలా ఉండగా తమ పాఠశాలకు వచ్చి తమతో కలసి భోజనం చెయ్యడంతో పాటు తమ తమ భావాలను పంచుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని అభినందించడంతో పాటు తమ పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారుఅందుకు తక్షణమే స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 20 లక్షల రూపాయలను మంజూరు చేశారుఫర్నిచర్ కోసం 10 లక్షలు,గ్రంధాలయంలో అవసరమైన పుస్తకాల కొనుగోలుకు ఐదు లక్షలు,క్రీడా సదుపాయాలకోసం ఐదు లక్షలు మంజూరు చేశారు

# కోదాడ రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మహొత్సవాలు

**- రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత-**

**- రహదారి భద్రత నిబంధనలు పాటించండి ఆనందంగా జీవించండి-**

**- టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్-**

**- కోదాడ రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ప్రారంభం-**



కోదాడ జనవరి 01 (నిజం చెపుతాం)రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత అని టిపిసిసి చైర్మన్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో రవాణా శాఖ ఎంవిఐ జిలాని ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా పట్టణంలోని బిఎస్ఎన్ఎల్, బస్టాండ్ అడ్డాల టాక్సీ డ్రైవర్లకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలకు అజాగ్రత్త ఒక్కటే ప్రధాన కారణమని జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవు అన్నారు ప్రభుత్వం నిర్ణయించిన రోడ్డు భద్రత నిబంధనలను డ్రైవర్లు పాటించాలని సూచించారు. వాహనాల డ్రైవింగ్ %శ్రీశీ% నిర్లక్ష్యం వహిస్తే తమ ప్రాణం తో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోతాయని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం అతివేగం అజాగ్రత్త, ఓవర్ లోడ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతున్నాయన్నారు. కోదాడ మోటార్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని మాట్లాడుతూ ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు నిబంధనలను అతిక్రమించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా రవాణా శాఖ ప్రమాదాల నివారణకు అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. జనవరి ఒకటి నుంచి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోస్స వాలను నిర్వహించి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జాతీయ రహదారిపై కోదాడ పరిధిలో ఎక్కడెక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆయన డ్రైవర్లకు వివరించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ఆనందంగా జీవించాలని సూచించారు పై అధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు భద్రత మహొత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కోదాడ ఎం విఐ జిలాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేఎల్ఎన్ ప్రసాద్, లారీ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ టాక్సీ అడ్డ అధ్యక్షులు గరిడేపల్లి రమేష్, కార్యదర్శి చేపల శీను, వైస్ చైర్మన్ వాసు, బస్టాండ్ టాక్సీ అడ్డ అధ్యక్షులు పల్లపు వెంకన్న, వైస్ చైర్మన్ ఉసిరికాయల సుబ్బయ్య, కార్యదర్శి ఇరుగు నిరంజన్, ఆయా టాక్సీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



కోదాడ, జనవరి 01(నిజం చెపుతాం)పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించటం ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం కోదాడ లోని ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాలను కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మైనార్టీ గురుకులంను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఇక్కడికి రావటం జరిగిందని సమాజం లో విద్య ద్వారానే గుర్తింపు వస్తుందని దానికి అనుగుణంగా ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని ప్రతి నియోజకవర్గం లో 200-300 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్కిల్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత 100 శాతానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ సూర్యనారాయణ, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి,తహసీల్దార్ వాజీద్, ఎం ఈ ఓ సలీం షరీఫ్, ప్రిన్సిపల్ మాధురి శర్మ, ఆర్ ఐ రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రభ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి





హుజూర్ నగర్ జనవరి 1 నిజం చెపుతాం న్యూస్అక్షర దిక్సూచి ఆంధ్రప్రభవార్తా సేకరణలో ఆంధ్రప్రభ దిట్టనూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకోసం అక్షరయజ్ఞం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి స్వాతంత్రోద్యమ కాలం నుంచి నేటి వరకు సమాజంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అక్షర దిక్సూచిగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పరుగులు పెడుతూ ప్రజా సమస్యలు వెలికి తీయడంలో ముందున్న ఏకైక తెలుగు దిన పత్రిక ఆంధ్రప్రభ అని రాష్ట్ర పౌరసరఫరాల భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ నియోజకర్గ కేంద్రంలో ఆంధ్రప్రభ - 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను హుజూర్ నగర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ.. అక్షరంతో సమాజ సేవ చేస్తున్న ఆంధ్రప్రభ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలతో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పని చేస్తున్న సేవలను కొనియాడారు. అక్షర పోరాటంలో స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ వంగవీటి రామారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, హుజూర్ నగర్ జర్నలిస్టులు దుగ్గి ఉషశ్రీ, ధూళిపాళ శ్రీనివాస్ స్తానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి...



నెరేడుచెర్ల జనవరి 1 నిజం చెపుతాం న్యూస్:గత అనేక సంవత్సరాలుగా సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల లో మున్సిపాలిలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్యులతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యాల పట్ల నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ సిబ్బందిని అడుగడుగున వివక్షతకు గురవుతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి కార్మికులకు నేరుగా ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలన్నారు. కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. దాన సంస్కారాల ఖర్చులకోసం 30 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ , ఈపీఎఫ్,అందరికీ అమలు చేయాలన్నారు. పెరుగుతున్న జనాభాకు కనుగుణంగా కార్మికులను అన్ని విభాగాల్లో పెంచాలన్నారు.

## డిమాండ్స్...

1) కాంటాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్, ఫిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలి,2) రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ,, 26,000/- ఇవ్వాలి,3) రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా విధానాలు చెల్లించాలి,4) రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఎన్ని గంటల పని దిన విధానాన్ని అమలు చేయాలి,5) పారిశుద్ధ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి, 6) కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి,7) సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానమేతనం ఇవ్వాలి,8) జనాభాకు అనుగుణంగా వివిధ విభాగాల్లో కార్మికులను పెంచాలి,9) మున్సిపాలిటీలుగా మారిన గ్రామపంచాయతీలలో పర్మనెంట్ ఉద్యోగులను మున్సిపాలిటీలలో కూడా పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించి అన్ని హక్కులు అమలు చేయాలి,10) వయసు మీరిన అనారోగ్యానికి గురైన కార్మికునికి రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను సిపిఐ జిల్లా సమితి సభ్యుడు అమరారపు పున్నయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమర్రాజు వెంకట్, నూతన గంటి నరసమ్మ, ఉన్నారు

# నూతన సంవత్సరం రోజున ఖైదీలతో అల్పాహారం సేవించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్ నగర్ జనవరి 1 నిజం చెపుతాం న్యూస్ ప్రవర్తన కల్గిన ఖైదీలకు బేయిల్ వచ్చేలా చూస్తాను నూతన సంవత్సరం రోజున ఖైదీలతో ఆల్పాహారం సేవించిన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జైలు లో ఖైదీల వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు నూతన సంవత్సరం రోజున రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎ స్పి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి హుజూర్ నగర్ సబ్ జైలు ని సందర్శించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ మంచి ప్రవర్తన కల్గిన ఖైదీలకుమానవతా దృక్పధం తో బేయిల్ వచ్చే విధంగా చూడాలని జిల్లా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ కి సూచించారు.ఖైదీలతో మంత్రి మాట్లాడుతూ జైలు లో ఏమైనా సమస్యలు ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారా అని అడగగా అంత మంచిగానే ఉందని వారు మంత్రి కి చెప్పారు.తదుపరి ఖైదీ లతో కలిసి మంత్రి ఆల్పాహారం సేవించారు.ఖైదీల వంట గది లో ఉన్న పప్పు, బియ్యం, ఆయిల్ లాంటి సామాగ్రి పరిశీలించి నాణ్యత బాగున్నాయని జైలు సిబ్బంది ని మెచ్చుకున్నారుఈ కార్యక్రమం లో అదనపు ఎస్ పి నాగేశ్వరావు, డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి, జైలు సూపరి టిడెంట్ మంగ్త నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బాప్టిస్ట్ చర్చ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పాత చెడు అలవాట్లు వదిలిపెట్టి నూతన సమాజ స్థాపన కొరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్ గంధం పాండు కుడుముల రాంబాబు గడ్డం యేసు తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నీ దర్శించుకున్న లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంబర్పేట్ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఈ నూతన సంవత్సరం ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గారి చిరకాల మిత్రులు మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు,శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్,సురేందర్ (లడ్డు అన్న),రంగు సతీష్ గౌడ్,అంబర్ పెట్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్, సంతోష్ చారి,లవంగు గణేష్,గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలం కలకుడెం గ్రామంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ల్లాడ జనవరి 1(నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కళ కు డం గ్రామంలో వృద్ధులకు వికలాంగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ దుప్పట్లు పంపిణీ చేస్తున్నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదురి కృష్ణవేణి అదేవిధంగా గత నాలుగు సంవత్సరాల నుండి అనాధలకు వృద్ధులకు వికలాంగులకు ఉన్నదాంట్లోనే సహాయం చేసే మనస్తత్వం ఆదూరి కృష్ణ వేణి అదేవిధంగా నూతన సంవత్సరంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తూ రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా మీ అందరకు నేను సహాయం చేస్తానని భరోసా ఈయటం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు గత నాలుగు సంవత్సరాల నుండి చేస్తూ తేజ పౌండేషన్ అనే ఒక సంస్థను కూడా నడిపించడం జరుగుతున్నది ఈ యొక్క మంచి మంచి మనస్తత్వంతో పనిచేస్తున్నటువంటి కృష్ణవేణిని తల్లాడ మండల ప్రజలు ఎంతో గౌరవించడం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆ దూరి కృష్ణవేణి



## ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

భద్రాచలం జనవరి 1 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర వేడుకలు అధ్యక్షులుచెన్నంహనుమంతరావు, సెక్రటరీయడారి శివ,ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ నూతన సంవత్సర వేడుకలో భాగంగా ముఖ్య అతిథులుగా ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, భద్రాచలం ఆర్టిఓ సంఘం వెంకట పుల్లయ్య, బి ఆర్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్ సాని కొమ్ము శంకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి మీడియా మిత్రులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరం అందరికీ వెలుగును పంచాలని అందరూ ఆనందంగా జీవించాలని సమాజం లో మీడియా మిత్రుల బాధ్యత ఎంతో ప్రశంసనీయం అని, సమాజ హితమే మనందరి బాధ్యత అని గుర్తు చేస్తూ మాట్లాడడం జరిగింది, ముఖ్య అతిథులను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సెక్రెటరీ మరియు సభ్యులు అందరూ కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది, కార్యక్రమం అనంతరం అందరికీ ఐటిసి డైరీలు మరియు స్వీట్ బాక్సు ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, రాజు వంశీ రాజేష్ రెడ్డి రవికుమార్ రాజశేఖర్ రెడ్డి నవీన్ పొగాకు లక్ష్మణ్ సుధీర్ సాయి కౌశిక్ జీవన్ కుమార్ సాంబశివరావు,నవీన్ రాము రాజేష్ భరత్ కుమార్ లక్ష్మణ్ కుమార్ దుర్గా కార్తీక్ రామకృష్ణ సత్య నారాయణ పాషా సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 12025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖశాంతితో జీవించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. 2025 వ సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఆయనతోపాటు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యే శంకర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన స్థానిక మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ.. కాల ప్రవాహంలో ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటామని తెలిపారు. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఆశావహ దృక్పథంతో తమ జీవితాలను మెరుగుపరచుకోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా మరిం

## బచ్చోడు లో సంతంట సంత (అంగడి) నీ ప్రారంభించిన రామ సాయం అరవింద్ రెడ్డి

తిరుమలాయపాలెం జనవరి 1 నిజం చెప్పుతం న్యూస్.. బచ్చోడు గ్రామంలో వారంతపు సంత అంగడి ఈరోజు ప్రముఖ సీనియర్ న్యాయవాది రామ సాయం అరవింద్ రెడ్డి లాంఛనంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వ్యాపారులు రకరకాల కూరగాయలు తీసుకొని బచ్చోడు సంతకి రావటం వల్ల ప్రజలు చాలా ఆనందంగా కొనుగోలు ప్రారంభించారు చుట్టూ సెంటర్ గా ఉన్న బచ్చోడు గ్రామంలో సంత పడటం చుట్టూ గ్రామాల ప్రజలను సౌకర్యంగా ఉందని అరవింద రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు వ్యాపార వర్గాలు చాలా సంతోషంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె మల్లయ్య. వేములపల్లి మల్లికార్జున్. అంగిరేకుల నరసయ్య. తిమ్మిడి హనుమంతరావు.. జక్కుల యాదగిరి. తాటికొండ అనంత చారి.దారమల ఉపేందర్. గొర్రెపాటి రమేష్. అంగిరేకుల రమణ. వేములపల్లి రామయ్య. బింగి రమేష్. గొర్రెపాటి వీరస్వామి. గుండమాల ఉపేందర్. దారమళ్ళ వెంకన్న. మాజీ ఉప సర్పంచ్ అంగిరేకుల వెంకన్న. నందిపాటి పుల్లయ్య. గొర్రెపాటి నరసయ్య తదితరులు.





## గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తలారి మల్లేష్...



గండిపేట్, జనవరి 1 నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తలారి మల్లేష్ మంగళవారం సాయంత్రం మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. కొన్ని నెలలుగా చైర్మన్ పదవి పై జాప్యం కు ఎట్టకేలకు తెరపడింది. చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన మల్లేశ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో నెలకొని వున్న సమస్యలను పరిష్కరించి రైతుల పక్షపాతిగా విధులు నిర్వహిస్తానని అన్నారు. మార్కెట్లోని వ్యాపారులకు, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తమకు తెలియపరిస్తే వెంటనే ఆ సమస్యలను పరిష్కరించేందుకు శయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి చేపట్టిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులకు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ గా కావలి చంద్రశేఖర్, మెంబర్స్ షేక్ మహమ్మద్ మునీర్ అహ్మద్, కురువ పాండు, జె. లక్ష్మారెడ్డి, బండారి శంకర్, బొక్క ప్రహల్లాద రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ వసీం, ఏ. గణేష్ రెడ్డి, కే. మధుసూదన్ రెడ్డి, గంగిడి ఓం ప్రకాష్ రెడ్డి, ముంగి రఘుపాల్ రెడ్డి, కే. జగన్నాథ్ రెడ్డి, ఆర్. వెంకట్ రెడ్డి తోపాటు నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ తో పాటు మార్కెట్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు

## భద్రాచలంలో అంగరంగ వైభవంగా ముక్కోటి అధ్యయనోత్సవాలు



### - అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు
### - సుదూర తీరాల నుంచి తరలివస్తున్న కళాకారులు

భద్రాచలం జనవరి 1 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వైకుంఠ ఏకాదశిమహోత్సవాలలో భాగంగాకళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కనులు విందుగా ఉన్నాయి. అందులో భాగంగాకుమారి గుమ్ములూరి సాయి నందిని, భద్రాచలం, ప్రదర్శన ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.భామాకలాపం లో "భామనే సత్యభామనే " అంటూ నందిని చేసిన కూచిపూడి నృత్యం చూపరులను కట్టిపడేసింది.అదేవిధంగా సహచర తోటి కళాకారిణి అక్షయ చంద్ర తో కలిసి నందిని చేసిన మరో నృత్యం దశావతారాలులో వీరిద్దరి అభినయం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. వీరి గురువు అయినటువంటి తామరపల్లి జయప్రద కూచిపూడి నృత్య బృందం చాలా చోట్ల ప్రదర్శనలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో అఖిల్ నటరాజం ఆంతార్ సాంస్కృతిక్ సంఘ్, మెంబెర్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ సీఐడి, పారిస్-ఫ్రాన్స్ వారు నిర్వహించిన వరల్డ్ డాన్సర్స్ ఆన్లైన్ ఇంటర్నేషనల్ కాంటెస్ట్ లో కుమారి గుమ్ములూరి సాయినందిని కి కూచిపూడి జూనియర్ విభాగంలో 2 వ ప్రైజ్ సాధించినట్లు తెలిపారు. ముందు ముందు మరింతమందిని కూచిపూడినృత్యంఅభినయించేలా శిక్షణ ఇస్తున్నట్లు గురువు జయప్రద తెలిపారు. కూచిపూడి నృత్యం ప్రదర్శన అనంతరం దేవస్థానం అర్చకులు, నిర్వాహకులు పాల్గొన్న వారికి సర్టిఫికెట్, దేవస్థానం లడ్డూలు బహుకరించారు.



## బస్తీ వాసుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా

### - ఉస్మాన్ బీన్ మహమ్మద్ అల్ హజ్రి...



గండిపేట్, జనవరి1 (నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ బుడిగజంగం బస్తీ వాసుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్వాన్ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఉస్మాన్ బీన్ మహమ్మద్ అల్ హాజరి తెలిపారు. గుడిమల్కాపూర్ బుడిగజంగం బస్తీ లో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రావు, ఖైరతాబాద్ వైస్ ప్రెసిడెంట్ యూత్ లీడర్ అబ్దుల్లా, ఐవైసి ఖైరతాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ సంతోష్ గౌడ్ బుడిగజంగం బస్తిని సందర్శించిన వారిలో ఉన్నారు.

## భద్రాచలం డిపో నందు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం



భద్రాచలం జనవరి 1 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం తేదీ 1 నుండి ఈ నెల 31 వరకు జరగనుంది అందులో భాగంగా భద్రాచలం డిపో నందు




జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ప్రారంభ కార్యక్రమంలో డిపో మేనేజర్ తిరుపతి అధ్యక్షతన జరిగింది, ముఖ్య అతిథిగా వెంకట పుల్లయ్య ఎం వి ఐ భద్రాచలం మరియు మధు ట్రాఫిక్ ఎస్ఐ భద్రాచలం విచ్చేసి ప్రమాదాలను నివారించడానికి వారి యొక్క అమూల్యమైన సందేశాలు, తీసుకోవలసిన కొన్ని రహదారి భద్రతా చర్యలు గురించి వివరించారు సురక్షితంగా నడపండి వేగ పరిమితిలోపు నడపండి, మద్యం సేవించి డ్రైవ్ చేయ వద్దు. తప్పకుండా హెల్మెట్ ధరించాలి. లేన్‌లను మార్చేటప్పుడు లేదా మలుపులు చేసేటప్పుడు మీ టర్న్ సిగ్నల్‌ల ను ఉపయోగించల్లి, బ్రేక్‌లు, టైర్లు, లైట్లు మరియు ఇతర ముఖ్యమైన భాగాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలి, డ్రైవ్ చేసే ముందు ట్రాఫిక్ చట్టాలు, సంకేతాలు మరియు సిగ్నల్‌లను తెలుసుకోవల్లి, సీట్‌బెల్ట్ ధరించండి వెనుక సీటులో కూడా ఎల్లప్పుడూ సీట్‌బెల్ట్ ధరించండి. ముఖ్యంగా పిల్లలు, పాదచారులు, సీనియర్ సిటిజన్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని తెలిపారు, వాగులు, వంతెనలు, కల్వర్టులు మొదలైన వాటిని దాటేటప్పుడు చాల జాగ్రత్తగా వుండాలి. ఓవర్ టేక్ చేయునపుడు జాగ్రత్తగా నడుపవలెను. ఎట్టి పరిస్థితుల లోనూ వాహనము నడిపేటప్పుడు సెల్ఫోన్లో మాట్లడడము గాని ఇతరులతో సంభాషించడము గాని, ఒక చేతితో స్టీరింగ్ పట్టుకోవడము గాని చేయరాదు. రోడ్డుపై వెళ్తున్న పాదచారులను ఇతర జంతువులను గమనిస్తూ వాహానాన్ని నడుపవలెను. వాహానాన్ని "సడన్ బ్రేక్" వేసి ఆపే ప్రయత్నము చేయకుండా వేగ నియంత్రణ చేస్తు నెమ్మదిగా అగేలా నిర్ధారించు కోవాలి. బయలు దేరు ముందు "వైపర్" హెడ్ లైట్ల ఇండికేటర్ లైట్లు హాండ్ బ్రేక్ సరిగా పనిచేస్తున్నట్లు చూసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిపో డ్రైవర్లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఉపాధి కూలీల నూతన సంవత్సర వేడుకలు



పాలేరు జనవరి 1నిజం చెప్పుతం న్యూస్,,జీళ్ళచెరువు గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య గారు కొండా శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ తో పాటు ఉపాధి కూలీలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. నూతన సంవత్సర కేక్ ను కూలీలు కట్ చేయగా, వారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ దేవదేవుళ్ళు ప్రజలను చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐతగాని నాగేశ్వరరావు, అంబాల రామనాథం, గుండమాల పుల్లయ్య, వీరన్న, ఐతగాని బసవయ్య, కందుల పిచ్చయ్య,కొండం వెంకన్న, అనసూర్య, సునితా, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు



## - మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జనవరి 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు నూతన సంవత్సరం సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫోటో ఫ్రేమ్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళ నాయకులకు,కార్యకర్తలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ మణుగూరు మండలం మహిళా అధ్యక్షురాలు సౌజన్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ 1 కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు






బోనకల్, జనవరి 1, నిజం చెపుతా%శీ%:మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్-1 కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ మండల ప్రజలకు,అధికారులకు,వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులకు,వివిధ సంఘాల నాయకులకు ప్రెస్ క్లబ్ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో కడపాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్,ఉపాధ్యక్షులు మందా సత్యానందం,సహాయ కార్యదర్శి యంగల గౌతం,ట్రెజరీ షేక్ బాజీ షరీఫ్,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే,అధికార ప్రతినిధి మరసకట్ల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు అందుకోవాలి

కేసీఆర్ నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు అందుకోవాలని, ప్రజల ఆశీస్సులు తిరిగి పూర్తిస్థాయిలో పొందాలని, కొత్త సంవత్సరంలో మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తిని ఆ భగవంతుడు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో ఆయన ఈరోజు తెలంగాణ భవన్‌కు వచ్చారు. పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అన్నారు. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటేనని... కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి సీఎం కావాలనే ఒకే ఒక్క కోరికతో గట్టిగా పని చేస్తున్నామన్నారు.ఈ ప్రయాణంలో మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి భగవంతుడు అందరికీ ప్రసాదించాలని పేర్కొన్నారు. అందరూ వారి వారి కుటుంబాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రజా పాలనా దోపిడీ రాజ్యమా....



## - ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోరా...

చర్ల జనవరి 1(నిజం న్యూస్ ) ప్రజాపాలన దోపిడి రాజ్యమా.! ఎమ్మెల్యేలకు మంత్రులకు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోరా.. అంటూ న్యూ డెమోక్రసీ చర్ల దు మ్మగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ప్రాశ్నించారు. భుధవారం చర్ల మండలం లో పర్యటించిన అటవీ శాఖ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పొదెం వీరయ్య ను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు లిఈ సందర్భంగా ముసలి సతీష్ మాట్లాడుతూ మండల అధికారుల దగ్గర నుండి జిల్లా అధికార యంత్రాంగం వరకు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేల వరకు అనేక మార్లు



జిపి పల్లి ఇసుకరాంపు లారీలు సీ కత్తిగూడెం నుండి వెంకటాపురం వెళ్లే దారిలో రోడ్ల మీద వేయిల లారీలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు మండలం జిపి పల్లి ఇసుక ర్యాంప్ లో జరిగే ఇసుక దోపిడీ రోడ్ల మీద ఇసుక లారీలను చుస్తే అర్థం అవుతుంది గత ఐదు నెలలుగా ఇట్టి విషయంపై ఆందోళనలు చేస్తున్న పట్టించుకునే పరిస్థితి అధికారులలో లేదని అన్నారు. దీన్నిబట్టి చూస్తే మండల అధికారుల దగ్గర నుంచి జిల్లా అధికారుల దాకా ముడుపులు గట్టిగానే ముట్టాయనేది అర్థమవుతోందిఆరోపించారు. జిపి పల్లి ఇసుకరాంపు లారీలు గత ఐదు నెలలుగా చర్ల నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారి పై నిలిపి వేయడం తో సీకత్తిగూడెంలో ట్రాఫిక్ జామై ప్రజలు తీవ్ర ఇబ్బందులు అవస్థలు ఎదుర్కొంటా ఉన్నారని వివరించారు అడ్డు అదుపు లేకుండా జిపి పల్లి ఇసుకరాంప్ అనేది నడుస్తుంది పరిధికి మించి తవ్వకాలు జరుగుతూ జెసిబి యంత్రాలతో పరికరాలతో వేల సంఖ్యలో లారీలకు ఎగుమతి చేస్తున్నా జిల్లా అధికార ఎంత్రాంగం పట్టించుకోకపోవడం అనేది చూస్తే అధికారులు విఫలమయ్యారని తెలుస్తోంది తక్షణమే చర్ల మండలం జిపి పల్లి లో ఉన్న ఇసుకరాపు పర్మిషన్ రద్దు చేయాలని రైతులు ఇసుక రాంపుల కారణంగా తీవ్ర నష్టపోతున్నారని ప్రజల ప్రాణాలు పోయిన పట్టించుకునే పరిస్థితి లేద ని దున్నపోతుల మీద వర్షం పడ్డట్టుగా అధికార యంత్రాంగం ఉందని యువతకు డబ్బు ఆశ చూపించి మద్యం అలవాటు చేసి రేసింగ్ కాంట్రాక్టర్ల దందా నడుపుతున్నారని వారన్నారు. జిపి పల్లి కత్తి గూడెం గ్రామం చూసుకుంటే ఒక వర్గానికే ఉపాధి కలుగుతుంది ఇతర వర్గాలకు అసలు ఉపాధి లేకుండా పోయింది కావున తక్షణమే ఇసుకరాము పైన చర్యలు తీసుకోవాలని ఇసుక పక్క రాష్ట్రాలకు తరలించి లక్షల రూపాయలకు విక్రయం చేస్తున్నారని దీనిపైన ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే సిపిఐ ఎమ్మెల్ డెమోక్రసీ పార్టీ పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు..



# పట్టుదలతో చదివితే.. ఏదైనా సాధించవచ్చు...

## - ప్రభుత్వ ఉపాధ్యాయుడు.. సాంబమూర్తి

చర్ల, జనవరి 1 ( నిజం న్యూస్ ) పట్టుదలతో చదివితే భవిష్యత్ లో దేనినైనా సాధించవచ్చునని సత్యనారాయణపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాముల సాంబమూర్తి అన్నారు. చర్లకు చెందిన దోమల లలిత జ్ఞాపకార్థం కుమారుడు రవికాంత్ వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం కు 50 కేజీల బియ్యం వితరణతో పాటు విద్యార్థులకు భోజన వసతి, పండ్లు, స్వీట్స్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లలిత సోదరుడు, ఉపాధ్యాయులు సాంబమూర్తి విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. క్రమపద్ధతితో చదివి తల్లితండ్రుల కళలను సాకారం చేయాలని విజ్ఞప్తి చేసారు. మారుమూల అటవీప్రాంత గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉంటూ చదువుతో పాటు క్రమ శిక్షణకు మారుపేరుగా మారడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో శ్రీరాముల రమేష్, వనవాసీ సహ ప్రాంత మహిళా ప్రముఖ్ పెద్దాడ



ఆశాలత, వనవాసీ ప్రచండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ సభ్యులు జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, పోలిన



రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, లవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

## - స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి ఎలక్షన్లు జరపాలి

## - తెలంగాణ సర్పంచుల సంఘం చేయట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్

చౌటుప్పల్,జనవరి 1 (నిజాం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపుమేరకు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు సాధనకై జనవరి 3న ఇంద్ర పార్క్ హైదరాబాదులో నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం పోస్టర్ రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే ప్రకటించి ఎన్నికలు నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్రంలో 55 శాతం ఉన్న బీసీ వర్గాలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కురుమ సంఘం నాయకులు చిన్నం బాలరాజు,గౌడ సంఘం నాయకులు ముప్పిడి శ్రీనివాస గౌడ్,సిద్ధ గొని శ్రీనివాసు గౌడ్,రాజు, సుర్వి లింగస్వామి గౌడ్, సుర్వి వినోద్ గౌడ్,కారింగ రాములు గౌడ్,మ్రి మహేందర్ యాదవ్, చౌటుప్పల్ బీసీ



సెల్ నాయకులు గంగాదేవి రమేష్ బాబు,బిసి నాయకులు నారీ బాలరాజు,కవిడే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు సమాచారం ఇస్తే శిక్షార్హుడినంటూ రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంట!

## - రైతుబంధు కోసం సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలనడం దారుణమని

## - ఆగ్రహంరేవంత్ రెడ్డి రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టారని విమర్శ

## - కేసీఆర్ 11సార్లు రైతుబంధు ఇచ్చారన్న హరీశ్ రావు

## - రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం

తామిచ్చే సమాచారం అంతా సరైనదేనని, తప్పుడు సమాచారం ఇచ్చినా... తప్పుడు లెక్కలు తేలినా మీరు తీసుకోబోయే చర్యలకు శిక్షార్హుడినంటూ రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. రైతు భరోసా విషయంలో ఇలా సెల్ఫ్ డిక్లరేషన్ కోరడం దారుణమన్నారు. ఇలా చేయడం ద్వారా రైతులను నేరస్తులుగా భావించడమే అన్నారు.సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని విమర్శించారు. వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి, సీఎం రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారన్నారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారని హరీశ్ రావు గుర్తు చేశారు.కానీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. ప్రతిపక్షంలో ఉంటే ఓ మాట... అధికారంలో ఉంటే మరో మాట అని విమర్శించారు. రుణమాఫీకి షరతులు పెట్టి సగం మంది రైతులకు మాఫీ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం




వద్ద ఉన్న రికార్డులతో కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఇచ్చారని హరీశ్ రావు తెలిపారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు షరతులు పెడతారా? అన్నారు. రుణమాఫీ కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని హరీశ్ రావు వాపోయారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతులు ఇంట్లో కాలు బయటపెట్టకుండా నేరుగా వారి ఖాతాల్లో రైతుబంధు పడేదన్నారు. రైతుబంధు రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.